# 127. (737)

"మా ద్వారా ప్రతిస్థలమందును క్రీస్తును గూర్చిన జ్ఞానముయొక్క సువాసన కనుపరచు ఆయనయందు మిమ్మును ఎల్లప్పుడు విజయోత్సవముతో ఊరేగించుచున్న దేవునికి స్తోత్రము"2కొరింథీ 2:14

పల్లవి: జయశీలుడవగు ఓ మా ప్రభువా జయ గీతముల్ పాడెదమ్

1. పాపంబు చేత పడిచెడిన మమ్ము కరుణించి రక్షించితివి
   కృతజ్ఞతచే హృదయము నిండె స్తుతియింతుమో మా ప్రభు ॥జయ॥
2. నీతియే లేని మా నీచ బ్రతుకుల్ నీయందు స్థిరమాయెను
   ఉదయించె మాపై నీతి సూర్యుండు ముదమార ప్రణుతింతుము ॥జయ॥
3. అవిధేయతతో అవివేకులమై కోల్పోతిమి భాగ్యంబును
   నీ జ్ఞాన ఘనత ఐశ్వర్యములను దయతోడ నొసగితివి ॥జయ॥
4. శత్రుని వురిలో చిక్కిన మాతో నా సొత్తు మీరంటివి
   భయభీతిలోన అభయంబు నిచ్చి విడిపించితివి మా ప్రభో ॥జయ॥
5. యుద్ధంబు నాది నిలుచుండి చూడుడి నేనిచ్చు రక్షణను
   అని ప్రభూ నీవు పోరాడితివి మా పక్షమందు నీవే ॥జయ॥
6. క్రీస్తేసుప్రభులో ప్రతిస్థలమందు విజయోత్సహముతో మమ్ము
   ఊరేగించుచు మహిమ నొందుచున్న దేవా స్తోత్రములు ॥జయ॥
7. పరిపూర్ణ కృపతో నీ విశ్వాస్యతను కనుపరచు కొంటివి నీవు
   విడువబడిన మమ్ము వివాహితగా జేసె హల్లెలూయ పాడెదము ॥జయ॥